
మనం
కడప | అన్నమయ్య

## రెండేళ్ల పరిపాలన విజయోత్సవ సభలో చమర్తి

కడప జిల్లా/ రెండేళ్ల పరిపాలన విజయోత్సవ సభ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు సవితమ్మ గారితో కలిసి హాజరైన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు.
– రాజంపేట జూన్ 18(మనం న్యూస్)

# బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం

**గ్రామీణ ప్రాంత బాలికలకు ఉన్నత విద్యను చేరువ - రాష్ట్ర మంత్రి సవితమ్మ : ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**




మైదుకూరు, జూన్ 18, మనం న్యూస్: మైదుకూరు మండలంలోని వనిపెంట బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్రీధర్, మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై కళాశాలను ప్రారంభించారు. కళాశాల ప్రారంభోత్సవ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేస్తున్న కృషిని అభినందించారు. కళాశాలకు అవసరమైన అన్ని వసతులను కల్పించి, విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వనిపెంట బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసి ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే తరగతులు ప్రారంభించేందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఇన్‌చార్జి మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్రీధర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంత బాలికలకు ఉన్నత విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ జూనియర్ కళాశాల ద్వారా విద్యార్థినులు ఉన్నత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ రెండేళ్ల విజయోత్సవ సభ


**విజయోత్సవ సభకు హాజరైన రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి**

**భారీ సంఖ్యలో పాల్గొన్న ఎన్ డి ఏ కూటమి నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.**

**గాలేరు – నగరి కాల్వ పనులు మూడు దశల్లో ప్రారంభమవుతాయి**

**విజయోత్సవ సభ లో వైసిపి మాజీ ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగిన ముక్కా రూపానంద రెడ్డి**

**బంగాళాఖాతంలో వైసిపి పార్టీని కలిపేంతవరకు మా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం నిద్రపోదు**



రైల్వే కోడూరు, జూన్ 18, మనం న్యూస్: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ నందు రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎన్డీఏ కూటమి నేతలు కార్యకర్తలు నాయకులు సమక్షంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డిల ఆధ్వర్యంలో సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ రెండేళ్ల విజయోత్సవ సభ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ విజయోత్సవ సభకు భారీస్థాయిలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం సభను ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అధ్యక్షతన ప్రారంభం చేయడం జరిగింది. అనంతరం కార్యక్రమం లో రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి పార్టీ మరియు నామినేటెడ్ పదవులు పొందిన చైర్మన్లు, డైరెక్టర్లు, ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన అధ్యక్షులు, ముఖ్య నాయ కులు ఈ రెండు సంవత్సరాలలో అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగే గత వైసిపి రాక్షస పాలన ను అంతమొందించి కూటమి ప్రభుత్వం ఏర్పడిన బృహత్తర కరమైన అద్భుత క్షణాలను విచ్చేసిన వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ మొదటగా రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా అరవ శ్రీధర్ ను గెలిపించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలకు పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేసు కుంటున్నానని అన్నారు. ఈ రెండు సంవత్సరాలలో రైల్వే కోడూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అందులో ముఖ్యంగా సిసి రోడ్లు, కోడూరు చిట్వేలు




రోడ్డు, ప్రభుత్వ భవనాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ముందుకు కొనసాగుతున్నామని, ముఖ్యంగా 18 వేల పైచిలుకు లబ్ధిదారులకు సుమారు 40కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకో వడం జరిగిందని అంతేకాకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో మన నియోజకవర్గ మొదటి స్థానంలో ఉందని గర్వంగా చెప్పడం జరిగింది. గాలేరు – నగరి కాలువ పనులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూ.3000కోట్లను మంజూరు చేయడం జరిగిందని ఇందులో భాగంగా మూడు దశల వారీగా పనులు టెండర్ పద్ధతి ద్వారా జరుగుతాయని కడప నుండి కోడూరు,కోడూరు నుండి చిట్వేల్ వరకు ఈ పనులు కొనసాగుతాయని ఇది మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన పెద్దవరంగా మనం భావించాలని ఆయన అన్నారు.

**వైసీపీ మాజీ ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగిన ముక్కా రూపానంద రెడ్డి**

గత కొద్ది రోజుల కిందట రైల్వే కోడూరు నియోజకవర్గ మాజీ వైసీపీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పైన, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలపై ముక్కా రూపానంద రెడ్డి స్పందిస్తూ శ్రీనివాసులు మీరు గత 15 సంవత్సరాల రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నారు సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేని దుస్థితిలో మీరు ఉన్నారు అంతేకాకుండా అభివృద్ధి చేశాము మీరు ఏం చేశారు అని అంటున్నావ్. మేమేం చేసాం నీకు తెలియదా ఈరోజు రైల్వేకోడూరు నుంచి చిట్వేల్ కు వెళ్లాలి అంటే 25 నిమిషాల్లో వెళ్ళిపోతున్నారు ఇన్ని సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న నువ్వు ఆ రోడ్డు వేసుకోలేకపోయాం. ఆ రోడ్డు వేసింది ఎవరు? మాకూటమి ప్రభుత్వం అనే తెలియదా, మా ఎమ్మెల్యేను లక్కీగా గెలిచావు అంటున్నావ్ ఎన్ని సంవత్సరాలు లక్కీగా గెలిచింది నువ్వు నిన్ను చీకొట్టి నువ్వు చేసిన దుర్మార్గపు పనులకు సహించలేక ప్రజలంతా ఏకమై నీపై కోపాన్ని ద్వేషాన్ని ఓట్ల రూపంలో గుద్ది అరవ శ్రీధర్ ను గెలిపించారు. ఈరోజు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రెండు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను నువ్వు 15 సంవత్సరాలు చేయలేకపోయావు. ఇన్చార్జి నిద్రపోతు న్నాడా అంటూ నువ్వు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావు గుర్తుపెట్టుకో ఇన్చార్జ్ నిద్రపోడు నిద్రపోతూ నటిస్తున్న నీలాంటి వారిని నిద్రలేపి రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధిని చూపిస్తాడు. రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధిని ఓర్వలేక నీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావ్. ఇకమీదట ఇలాంటి మాటలు మాట్లాడితే సహించేది లేదు. ఈ రెండు సంవత్సరాల కాలంలో ఏ రోజు కూడా ఇతర పార్టీ వ్యక్తుల గురించి నేను ఏ ఒక్క మాట కూడా మాట్లాడలేదు నా యొక్క మంచితనాన్ని అలుసుగా తీసుకొని ఇటువంటి నిరాదార వ్యాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ముక్కా రూపానంద రెడ్డి భారీ కౌంటర్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధి పైన మేము సిద్ధం మీరు సిద్ధమా అంటూ వైసిపి మాజీ ఎమ్మెల్యే పై నిప్పులు చెరిగారు.

ఈ విజయోత్సవ సభలో రైల్వేకోడూరు నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## జిల్లాలో నేరాల నియంత్రణలో గణనీయ పురోగతి

**శాంతిభద్రతల పరిరక్షణలో నాయకుల, ప్రజల సహకారం అభినందనీయం: జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**

కడప, జూన్ 18(మనం న్యూస్): గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో వైఎస్ఆర్ కడప జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలోనూ గణనీయమైన పురోగతి సాధించామని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. గురువారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్‌లో ఘనంగా ప్రారంభం అయిన "రాష్ట్రంలో రెండేళ్ల నమ్మకం -అభివృద్ధి – సంక్షేమం" విజయోత్సవ సభలో జిల్లా ఎస్పీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సమర్థవంతమైన చర్యలు చేపట్టడంతో పలు రకాల నేరాల శాతం తగ్గుముఖం పట్టిందన్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల నిర్వహణలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు యంత్రాంగం మధ్య సత్సంబంధాలు నెలకొనడం వల్ల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతోందన్నారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, మహిళా హెల్ప్‌డెస్క్‌లు, షీటీమ్స్, సైబర్ అవగాహన కార్యక్రమాల ద్వారా రక్షణ చర్యలను మరింత బలోపేతం చేశామని ఎస్పీ తెలిపారు. బాలల రక్షణ, మహిళలపై నేరాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందిస్తూ బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటు న్నామని ఎస్పీ వివరించారు. ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని చెప్పారు. జిల్లాలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్న ఎస్పీ, భవిష్యత్తులో కూడా ప్రజల భాగస్వామ్యంతో మరింత మెరుగైన పోలీసింగ్ అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## 2 ఏళ్ల నమ్మకం,అభివృద్ధి,సంక్షేమం" కూటమి ప్రభుత్వ పాలన విజయోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు జూన్ 18 మనం న్యూస్: కడప పుత్తా ఎస్టేట్ ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన "2 ఏళ్ల నమ్మకం,అభివృద్ధి, సంక్షేమం" కూటమి ప్రభుత్వ పాలన కడప జిల్లా విజయోత్సవ సభలో జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీమతి సవితమ్మ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధిమీనా గారితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి TDP యువనాయకులు నంద్యాల కొండారెడ్డి. ఈ కార్యక్రమంలో ఎణూ కడప పార్లమెంట్ అధ్యక్షులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి కడప ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ శ్రీమతి మాధవి రెడ్డి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహా రెడ్డి TDP కడప జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాసుల రెడ్డి BJP కడప జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి జనసేన కడప జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఢ ఎణూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ముక్తియార్ TDP రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు ఎణూ కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబివుల్లా ఇవి సుధాకర్ రెడ్డి కడప జిల్లా ఐజజ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి జిల్లా కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


# బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం

గ్రామీణ ప్రాంత బాలికలకు ఉన్నత విద్యను చేరువ, రాష్ట్ర మంత్రి సవితమ్మ
– ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు, జూన్ 18, మనం న్యూస్:
మైదుకూరు మండలం లోని వనిపెంట బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్రీధర్, మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై కళాశాలను ప్రారంభించారు. కళాశాల ప్రారంభోత్సవ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేస్తున్న కృషిని అభినందించారు. కళాశాలకు అవసరమైన అన్ని వసతులను కల్పించి, విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వనిపెంట బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసి ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే తరగతులు ప్రారంభించేందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఇన్‌చార్జి మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ శ్రీధర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంత బాలికలకు ఉన్నత విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ జూనియర్ కళాశాల ద్వారా విద్యార్థినులు ఉన్నత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పుల్లంపేట పిడిఓ. డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ అవసరాల విశ్లేషణ కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో జయశ్రీ



పుల్లంపేట జూన్ 18 మనం న్యూస్: పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయంలోమండలంలోని పంచాయతీ అభివృద్ధి అధికారులు పిడిఓ లు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ అవసరాల విశ్లేషణ కార్యక్రమంమండల అభివృద్ధి అధికారి కుమారి జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాలను మరింత పెంపొందించి, భవిష్యత్తులో అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సమర్థవంతంగా ప్రణాళిక చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ, కాలానుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. శిక్షణ అవసరాల విశ్లేషణ ద్వారా ఉద్యోగుల పనితీరులో ఉన్న బలాలు, మెరుగుపరచాల్సిన అంశాలను గుర్తించి, లక్ష్యబద్ధమైన శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వ సేవల అందజేతలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పరిపాల నా సామర్థ్యాలు, ప్రజా సేవా దృక్పథం మరింత మెరుగు పడేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడ తాయని ఆమె వివరించారు. అలాగే ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణలు అందించడం ద్వారా ప్రజ లకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ అవసరాల విశ్లేషణ ద్వారా ఉద్యోగుల సామర్థ్యాలు పెరగడంతో పాటు, పంచాయతీ స్థాయిలో ఈ–గవర్నెన్స్ సేవల అమలు, రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో మరింత సమర్థత పెరుగుతుందని అధికారులు తెలిపారు. దీంతో ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడంతో పాటు గ్రామాభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా భవిష్యత్తులో ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించను న్నట్లు తెలిపారు. ఏవో శ్రీధర్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, జీవిస్డబ్ల్యు లక్ష్మీపతి పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలకు దరఖాస్తుల ఆహ్వానం

## గత రెండు సంవత్సరాల నుండి నూరు శాతం ఫలితాలు సాధిస్తున్న విద్యా సంస్థ



రాజంపేట జూన్ 18 మనం న్యూస్: కడప జిల్లా జిల్లా రాజంపేట మండలం సుండువారిపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు కాబడిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కు ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు హెడ్మాస్టర్ బట్టు శివయ్య తెలియజేశారు రాజంపేట కోడూరు పరిసర ప్రాంతాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు పిల్లలు చదువుతోపాటు మంచి భవిష్యత్తు నిర్మించుకునేందుకు అద్భుతమైన అవకాశం ఉందని ఇక్కడ విద్యార్థులకు చదువుతోపాటు యోగా క్రీడలు వ్యక్తిత్వ వికాసం కొరకు అనేక కార్యక్రమాలు ఉంటాయని ప్రతి తరగతిలో కేవలం 40 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు అక్కడ పనిచేసే ఉపాధ్యాయ బృందం అందరూ కూడా ఉన్నత విద్యావంతులు క్వాలిఫైడ్ ఉపాధ్యాయ బృందం ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ కార్పొరేట్ స్థాయిలో ఇక్కడ విద్య లభిస్తుందని చెప్పవచ్చు విశాలమైన తరగతి గదులు డస్కుల సౌకర్యం డిజిటల్ విధానంలో విద్యాబోధన, విద్యార్థుల మేధస్సు పెంపొందించేందుకు లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ సౌకర్యం ప్రతిరోజు రాత్రి పూజ ఆయా సబ్జెక్టుకు సంబంధించిన టీచర్లు విద్యలో పర్యవేక్షణ స్టడీ అవర్స్ ప్రతి శనివారం సైన్స్ సోషల్ పై విద్యార్థులకు నచ్చిన అంశాలపై సెమినార్లు విద్యలో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధ వహించబడును. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు శివయ్య తెలియజేశారు ఇంకా కూడా వీటితోపాటు ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం ఆటలు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో తర్ఫీదు ఇవ్వబడును కాబట్టి ప్రజల సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు పాఠశాలలో దరఖాస్తు చేసుకోదలచిన వారు క్రింది ఫోన్ నంబర్లు 950 25 11476,9885088025, 9502525616, 9347262510 సంప్రదించవలసిందిగా కోరారు

# నాణ్యమైన విద్యకు చిరునామా చిట్వేల్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల




చిట్వేల్ జూన్ 18 మనం న్యూస్ ప్రతినిధి: పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నందు 2026 – 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జోరుగా సాగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు దుర్గరాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోనీ పి.యం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నందు విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న వివిధ కార్యక్రమాలను చూసి జిల్లా నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి పాఠశాల గురించి తెలుసుకొని వారి యొక్క పిల్లలను చిట్వేలి పాఠశాలలో చేర్పించడానికి భారీగా వస్తున్నారనీ తెలిపారు. అంతేకా కుండా ప్రైవేటు పాఠశాలల నుంచి కూడా తల్లిదండ్రులు ఫీజుల భారం మోయలేక ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాల వైపు ఆకర్షితులవుతున్నారనీ ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు పేర్కొన్నారు. ఇప్పటివరకు 200 అడ్మిషన్లు జరిగాయని ఆయన తెలియజేశారు. భారీగా వస్తున్న అడ్మిషన్ల కోసం ప్రత్యేకంగా కొంతమంది ఉపాధ్యాయులతో కూడినటువంటి కమిటీని ఏర్పాటు చేయడం కూడా జరిగిందని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను చూసి మన చిట్వేల్ ప్రభుత్వ పాఠశాల వైపు వస్తున్నారని, అత్యధిక సంఖ్యలో సుమారు 60మంది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ సిబ్బంది, అత్యధిక ఆధునిక సాంకేతిక విధానాలను ఉపయోగించి విద్యా బోధన, అన్ని సౌకర్యాలతో కూడినటువంటి ప్రయో గశాలలు, మెనూ ప్రకారం సుచి శుభ్రతతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, విశాలమైన తరగతి గదులు క్రీడా మైదానం, ఈ మధ్యనే విద్యార్థుల తాగునీటి కోసం ప్రభుత్వం 5లక్షల రూపాయల విలువైన మంచినీటి శుద్ధి యంత్రాన్ని కూడా పాఠశాలకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి చంద్ర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోండి

ముద్దనూరు, జూన్, 18, (మనం న్యూస్): ప్రాథమిక వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న జాసన్ పై దాడి చేసిన వ్యక్తులను చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గురువారం సిఐ నగేష్ బాబు కు జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సోమవారం నాడు వైద్యశాలల విధుల నిమిత్తం ప్రొద్దుటూరు పట్టణం నుంచి కారులో ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, డాక్టర్ శ్రీకాంత్, సిహెచ్ఓ ప్రసాద్ యాదవ్, సూపర్వైజర్ రామారావు కారులో వస్తూ ఉండగా కొసినాపల్లె గ్రామ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు కారులో అడ్డగించి జాసన్ పై దాడి చేశారని, కొందరి వ్యక్తులపై అనుమానం వ్యక్తపరిచి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సెక్రటరీ మనోహర్, సభ్యులు పుష్పలత, ఖాదర్ బాషా కృష్ణ జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లికి పొంగళ్ళు



చిట్వేలి జూన్ 18 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలి మండల కేంద్రంలోని కేఎస్. అగ్రహారం పంచాయతీ పాత అగ్రహారం గ్రామంలో గంగమ్మకు పొంగళ్ళు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం గ్రామంలోని మహిళలు గంగమ్మ గుడి వద్ద నైవేద్యం తయారుచేసి గంగమ్మకు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. కొందరు జంతు బల్లులు సమర్పించారు. తదుపరి గ్రామ ప్రజలు మాట్లాడుతూ రైతులు పాడిపంటలతో వర్షాలు సమృద్ధిగా కృషి రైతులకు ఎటువంటి నష్టాలు రాకుండా చూడాలని, అలాగే ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# పల్స్ పోలియో కార్యక్రమం పై శిక్షణ



ఒంటిమిట్ట జూన్ 18(మనం న్యూస్) : ఈ నెల 28 న జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమం గురించి పల్స్ పోలియో బూతులో నియమించబడిన ఆరోగ్య కార్యకర్తలకు,ఆశా కార్యకర్తలకు,అంగన్వాడి సిబ్బందికి ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ భావన,డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథి గా యంఈఓ 1 వీర శేఖర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లొ పబ్లిక్ హెల్త్ నర్స్ వెంకటసుబ్బమ్మ,హెల్త్ సూపర్వైజర్లు సుజాత,భాస్కర్ రెడ్డి,అంగన్వాడి సూపర్వైజర్ సుగుణ,మగ ఆరోగ్య కార్యకర్త వెంకట సుబ్బయ్య,కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు పాల్గొనడం జరిగింది.

# తుంగా దినేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కస్తూరి

చిట్వేలి జూన్ 18 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని కె.కందుల వారిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది కె.జె.పి.రెడ్డయ్య మేనల్లుడు వివాహానికి గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని విజయ కన్వెన్షన్ హాల్ నందు హాజరై దినేష్ – లక్ష్మి సంకీర్తన అను నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు. ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు చిట్వేలి మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల నాగార్జున, రైల్వేకోడూరు నియోజకవర్గ ఆర్టీఎస్ కోఆర్డినేటర్ తుంగా నవీన్ కుమార్, బాలు రెడ్డయ్య, న్యాయవాది కందుల దిలీప్, తదితర నాయకులు, పాల్గొన్నారు.

